# యేసు యొక్క భౌతిక స్థితి

యేసును మనం మానవుడుగా చూస్తున్నప్పుడు, ఆయనను మనలో ఒకనిగా మనం ఆలోచిస్తాం! నరుడుగా ఉండడమంటే భావమేమి? ఈ కాలంలో ఆ ప్రశ్నకు జవాబు బహు దూరంగా అటు యిటు వెళ్లుతుంది. అందువలన, మనం జాగ్రత్తగా ముందుకు సాగాలి. బైబిలును మనకు గైడుగా నిలుపుకొని, మన ప్రశ్నకు సంబంధించిన కొల పరిమాణాలను 148వ పేజీలోని చార్టును చూచుకొంటూ వెళ్లుదాం.

నవీన కాలంలోని అభ్యుదయ సామాజిక శాస్త్రం, అందులో ప్రత్యేకించి మనోతత్వ శాస్త్రం, బైబిల్లో ప్రతిఫలింపజేయబడిన వ్యక్తిత్వంయొక్క భావనను స్వీకరించాయి. మానవులంగా మనం ఏమైయున్నామనే బహుళ రూప చిత్రం ప్రాచీన హెబ్రీలోని nephesh అనే పదం ఉదహరించింది. ఈ పదం ఎంత విస్తారంగా గ్రహింపదగినదంటే, NIVలో[1] అది 150 విధాలుగా తర్జుమా చేయబడింది. గ్రీకు తత్వశాస్త్రంలో కన్పించే మానవుని గూర్చిన ద్వంద్వ భావనకు యిది పూర్తిగా విరుద్ధమైంది. మానవ జీవితం. యేసు యొక్క మానవ జీవితంతో చేర్చి, మనం చదివేటప్పుడు, విస్తారంగా గ్రహించగల చార్టులో ఉన్న దానిని మనం పఠించబోతాం.

## యేసు దేహము

యేసు ఈ లోకానికి మానవ దేహంతో అవతరించాడు. ఆయన ప్రత్యక్షత హఠాత్తుగా కాలేదు. ఆరోగ్యకరమైన ఒక మగ శిశువునందు మనం ఏమి కనుగొంటామో ఆ భౌతిక లక్షణాలన్నీ, ఆయనయందు ఉన్నాయి. అందరి జననాలు జరుగుతాయని కనిపెట్టబడినట్టే, ఆయన జన్మకూడా కనిపెట్టబడింది, దాదాపు నవమాసాల ప్రసూతి తరువాత, ఆయన సంతోషంగా స్వీకరింపబడి పెంచబడ్డాడు. ఆయన పుట్టిన ఎనిమిదియవ దినాన, ఆయన సున్నతి చేయబడి, యేసు అని పేరు పెట్టబడ్డాడు. సంవత్సరాలు గడిచేకొలది ఆయన మానవ దేహం ఎదిగి బలం పొందింది. ఆయన ఎత్తు పెరిగాడు. బాగుగా సర్దుబాటుగల, సంపూర్ణ పురుషుడుగా ఆయన చక్కగా పెరిగాడు. రమారమి ముప్పైఏండ్ల ప్రాయంలో, యొర్దాను నదిలో బాప్తిస్మం పొందునట్లు తన బంధువుడగు యోహానుకు తన దేహాన్ని ఆయన లోబరచుకున్నాడు (లూకా 2:4-7, 21, 40, 51, 52; 3:23; మత్తయి 3:13-15).

తన వ్యక్తిగత పరిచర్య కాలంలో, మనకందరికి సహజమైయున్నట్టే, భౌతిక ప్రభావాలకు యేసు తన దేహాన్ని లోబరచుకున్నాడు. ఆయన అలసిపోయాడు, దప్పి గొన్నాడు. వాస్తవంగా, యేసు యొక్క ప్రయాణాల్లో ఎక్కువ భావం కాలినడకతోనే. అలాటి ఒక ప్రయాణంలో ఆయన అలసిపోయి, నీళ్లు త్రాగగోరాడు. సమరయలోని

సుకారు గ్రామమునకు సమీపమునసున్న యాకోబు బావి యొద్దకు ఆయన వచ్చి చేరే సమయానికి మిట్ట మధ్యాహ్నమయ్యింది. ఆయన అక్కడ ఆగి విశ్రాంతి తీసికొంటు, నీటికొరకు వేచియున్నాడు. నీళ్లు చేదుకొనడానికి ఆ గ్రామానికి చెందిన ఒక స్త్రీ వచ్చింది. యూదులు సమరయ్యులను అపవిత్రులని భావించేవారని సమరయ్యులు ఎరుగుదురు గనుక యేసు "నాకు దాహమునకిమ్ము" అని అడగటంతో ఆమె ఆశ్చర్యపోయింది (యోహాను 4:7).

యోహానులో మాత్రమే ప్రస్తావింపబడినా, యేసు జీవితంలోని ఈ సంఘటన బాగుగా ప్రచారంలో ఉంది. ఎందుకంటే యేసు ఆ స్త్రీకిని సమరయ్యులకును చేసిన బోధ అద్భుతమైనది. సమరయులతో కూడా మనము నిలిచి ఆ బోధను వింటుంటే దప్పికగొని అలసి వచ్చిన ఆయనను మనం ఒక ప్రవక్తగాను, లేక మెస్సీయాగాను చూడగలగడం బహు గొప్ప అనుభూతిగా ఉండియుండేదే. ఆయన పేరు హెబ్రీ రూపంలో *Yeshua*' (యేసు = రక్షకుడు) అనేది *Yhoshua*' లా ఆశ్చర్యకరమైన భావనను (దేవుడు రక్షించును అనే అర్థమిచ్చే హెబ్రీ పదం) హెబ్రీయులకు ఎప్పుడో కలిగించింది (యోహాను 4:4–42).

మానవ కుటుంబంలో దుఃఖకరమైన అందరికి చెందే రెండు సంగతులు బాధ, మరణము అనేవి. దేవుని కుటుంబ సభ్యులముగా, సంఘమైన మనం నమ్మకస్థులంగా ఉండగోరితే, శ్రమను సహించాలి. ప్రభువు రాక ఒకవేళ ముందైతే, మనుష్యులందరు ఒక్కసారే మృతి పొందాలనే నియమాన్ని మనం తప్పించుకొంటాం (హెబ్రీ. 9:27).

మనం దేవుని గ్రంథాన్ని చదివేటప్పుడు, ఈ రెండు అనుభవాలనుండి ప్రభువైన యేసు మినహాయింపబడలేదని మనం కనుగొంటాం. మానవ జాతియొక్క ఈ రెండు చిహ్నాలను లేక గురుతులను అనుభవించిన వారిలో ఆయనయే ముందు నిలిచినవాడుగా, మనం బహు శ్రద్ధగా చదివితే కన్పిస్తుంది. జీవ శాస్త్రీయంగా మాట్లాడితే, గెత్సేమనే తోటలో ఆయన పడిన వేదన ఎంత గొప్పదంటే – "ఆయన చెమట, నేలపడుచున్న గొప్ప రక్త బిందువులవలె ఆయెను" (1 పేతురు 4:12–16; లూకా 22:44).

యేసు యొక్క సిలువ మరణమనేది, మానవ చరిత్రలో గొప్ప విభజన వంటిది. దాని వెంట జరిగిన పునరుత్థానంతోపాటు ఈ సంఘటన మన నిత్య గమ్యాన్ని తీర్మానించడానికి ఆధారమయ్యింది. మనం క్రీ.పూ. క్రీ.శ. అనే దానిని ఉపయోగించి సిలువయొక్క నిశ్చియతను గుర్తిస్తాం. కాలంలోని ప్రతి యుగం గుండా అది వెళ్లుతుంది. క్రీస్తు సిలువలో మరణించడం అనేది ఆయన మానవత్వానికి ఎదురాడలేని రుజువైయుంది. ఆయన మృతి పొందిన తరువాత, ఆయన మృత దేహము సిలువ మీదనుండి దింపి, పాతిపెట్టబడడానికి త్వరగా సిద్ధపరచి, సమాధిలో ఉంచబడింది (మత్తయి 27:50; యోహాను 19:28, 30; లూకా 23:46, 50–53).

## యేసు యొక్క ఉద్వేగములు

యేసు వ్యక్తపరచిన ఉద్వేగాలతో మనకు సంబంధం ఉంది. మనం నరమాత్రులం

మరియు ఆయన కూడా నరుడుగానే ఉన్నాడు. ఈలాటి అపూర్వ బాంధవ్యం వింతయై ఉండనేరదు. ఆయన నరుడు కాకపోతేనే ఆశ్చర్యపడవలసిన అవసరముంది. ఏదియెలాగున్నా, ఆయన దేవత్వాన్ని గూర్చిన కొన్ని వింతైన ఉదాహరణలు లేక బోధలను మనం పరిశోధించేటప్పుడు, ఆయన మానవత్వాన్ని గూర్చిన సాక్ష్యాధారాలను తెలుసుకోడం సులభం. యేసు మానవుడుగా వ్యక్తపరచిన ఉద్వేగాలను గూర్చి ఈ క్రింది ఉదాహరణలను ఆలోచిద్దాం. మనం ఆయనకు చాలా సమీపంగా ఆకర్షింపబడతాం.

**ఆయన ప్రేమ**

ప్రేమను గూర్చి మనం మొదటిగా ఎందుకు ఆలోచిస్తున్నామంటే, అది మొదటిది. ప్రేమైయున్న దేవుడు మానవ జీవిని తన స్వరూపమందు నిర్మించాడు గనుక, నిజమైన ప్రేమ మానవ స్వభావము యొక్క అత్యున్నతమైన బయల్పాటైయుంది. ప్రేమించడానికి మనకున్న గాఢమైన శక్తిని కనుపరచడంలో, దేవుడు సృష్టించిన ప్రాణులన్నిటిలో మనం అగ్ర భాగాన నిలుచున్నాం. ఈ సామర్థ్యం లేనట్టయితే మనం పూర్ణంగా నరులమైయుండం.

ఒక సందర్భంలో నిత్య జీవానికి సంబంధించిన ప్రశ్నలతో ఒక ధనవంతుడు ప్రభువైన యేసు వద్దకు వచ్చాడు. యేసు వాస్తవంగా అదే పని జరిగించడానికి వచ్చినందున, ఆ వ్యక్తిని ఆయన సంభాషణలో దింపడాన్ని మనం సత్వరంగా అభినందిస్తాం. వికాసాన్ని కలిగించే ఆ సంభాషణ యంతటికి కీలకమైనది, "యేసు అతని చూచి అతని ప్రేమించి" అనే దానిలో కన్పిస్తుంది (మార్కు 10:21ఎ; 1 యోహాను 4:8; యోహాను 11:5లను కూడా చూడు).

ప్రభువు యొక్క గలిలయ పరిచర్య కాలంలో, ఆయన పన్నిద్దరిని తన అపొస్తలులుగా ఎంపిక చేశాడు. ఆ సమయమునుండి, ఆ మనుష్యులకు బోధించడం, తర్ఫీదు చేయడం తన పనిలో ప్రాముఖ్యమైన భాగాలుగా మారాయి. ఆయన వారిని పెంచి, క్రమ శిక్షణలోపెట్టి, వికాసము కలిగించి, గద్దించడంలో అచ్చెరువు కలిగించే ఓర్పును ఆయన కనుపరచాడు. తన "కాలమాన పట్టిక" ముగియవచ్చే సమయానికి, రక్షణ సందేశాన్ని ప్రకటించడంలో హతసాక్షులైనా వెనుకాడకుండేలా పదకొండుమంది జీవితాలను మల్చడమే కట్టకడపటి కారణంగా ఆయన తన పనిని అనుసరించినట్టు లేఖనాలు మనకు తెలుపుతాయి. హేతు సహితమైన చివరి పస్కా పండుగ వచ్చినప్పుడు, యోహాను యేసును గూర్చి యిలా వ్రాశాడు, "... లోకములోనున్న తన వారిని ప్రేమించి, వారిని అంతమువరకు ప్రేమించెను" (యోహాను 13:1బి; NIV). ఈ ప్రేమ యొక్క పరిమాణమెంత? గెత్సేమనేలో క్రీస్తు యొక్క వేదన మరియు సిలువపై ఆయన మరణాన్ని గూర్చి మనం ముందుగానే అనుకున్నాం. అది వేదన. "లోకమును ఎంతో ప్రేమించి ... తన అద్వితీయ కుమారుని" యిచ్చినవాని యొక్క ప్రేమకు అది ప్రదర్శనమైయుంది (యోహాను 3:16). యేసు యొక్క మరణం "తన ప్రేమయొక్క సంపూర్ణత చూపించ బడింది." లోకము ఎన్నడూ ఎరగని మానవ ప్రేమయొక్క మహా గొప్ప బయల్పాటు యేసు యొక్క సిలువ మరణంలో వ్యక్తపరచబడింది, ఎందుకంటే అది తండ్రియైన దేవుని యొక్క పరిపూర్ణ ప్రేమ రూపంగా ఉంది.

పరిపూర్ణమైన ప్రేమ విస్తరించినప్పుడు, సంతోషించడానికి పూర్ణమైన హేతువుంది. యేసు ప్రేమ, సంతోషాన్ని కలిపి మాట్లాడాడు. తానేర్పరచుకున్న అపొస్తలులతో ఆయన యిలా చెప్పాడు, "మీయందు నా సంతోషము ఉండవలెననియు, మీ సంతోషము పరిపూర్ణము కావలెననియు, ఈ సంగతులు మీతో చెప్పుచున్నాను. నేను మిమ్మును ప్రేమించిన ప్రకారము, మీరొకని నొకడు ప్రేమించవలెననుటయే నా ఆజ్ఞ" (యోహాను 15:9-12). యేసు తన జీవితంలో ప్రేమ సంతోషాలను ప్రసాదించాడు. అంతకంటెను ఆయన అధికంగా జరిగించాడు. ప్రేమ సంతోషాలకు ఆయన కట్టకడపటి భావాలను ప్రసాదించాడు.

**ఆయన కనికరము**

కనికరమనేది బహు ఆహ్లాదకరమైన మానవ లక్షణాలలో ఒకటైయుంది. మానవత్వాన్ని మనం వెలుపలికి ప్రదర్శించగలిగే సామర్థ్యానికి అది గురుతైయుంది. అర్థసహితమైన బాంధవ్యాలను పెంపొందించుకొనడానికి కనికరము అనేది కట్టడపు రాళ్లుగా పని చేస్తుంది. మన జీవితాల్లో కనికరం వహించే ప్రధాన పాత్రను గూర్చి ప్రభువు వక్కాణించారు. మరియు ఆయనపట్ల మన పరిచర్యను గూర్చి అది ఎలా పలుకుతుందో కూడా ఆయన తెలిపారు. ఆకలిగొన్నవారికి ఆహారం పెట్టడం, దప్పిగొన్న వారికి దాహమివ్వడం, పరదేశులకు ఆతిథ్యం చేయడం, వస్త్రహీనులకు వస్త్రాలు యివ్వడం, చెరలోనున్న వారిని, రోగులను దర్శించడం వంటి కార్యాలను గూర్చి ఆయన మాట్లాడాడు. అట్టి కార్యాలు తనకు సేవ చేసినట్టుగా ఆయన తన భావాన్ని తెలిపాడు. మరోవైపు, కఠిన హృదయులు అశుభాంతానికి చేరుకుంటారని కూడా ఆయన వివరించాడు (మత్తయి 25:34-46).

యేసు యొక్క వ్యక్తిగత పరిచర్యలో విశేషంగా గుర్తింపబడింది కనికరమే. కుష్ఠరోగివైపు చూచి ఆయన కనికరపడ్డాడు. రోగులతో కూడిన అనేకమంది ప్రజలను చూచి, ఆయన వారియందు కనికరం చూపాడు. బాధింపబడిన, నిస్సహాయులైన, సంచరించుతున్న యితర జనాలను చూచినప్పుడు, ఆయన వారియందు కనికరపడ్డాడు. కనికరము లేకుండా ఆయన పరిచర్యను ఊహించలేం.

"పరుని లేక పరుల వ్యక్తిగతమైన విపత్తులపట్ల ఆత్మసంబంధమైన స్మృతి మరియు స్వార్థరహితమైన దయ దానివైపు మళ్లించుట"యని కనికరము నిర్వచింపబడింది. వేదనకరమైన పరిస్థితుల్లో ఉన్న మనిషియొక్క స్థితిని చూచి నీవెప్పుడైనా కదిలింపబడ్డావా? అమానుష్యత్వపు చర్యవలన చంపబడిన తన బిడ్డను చేతపట్టుకొని బహు ఘోరంగా విలపించుతున్న స్త్రీ స్థితిని చూచి దయచేత నీవెప్పుడైనా కరిగిపోయావా? వేదనలో ఉన్నవారి కొరకు మనం జాలిపడతాం ఎందుకంటే మనం నరులం గనుక. ప్రభువైన యేసుకు ఈ మానవ ఉద్వేగాలున్నాయి, అయితే ఆయన యింకా ముందుకు వెళ్లాడు. ఇతరుల కష్ట స్థితిలోనుండి బాధలలోనుండి మనుష్యులను ఆయన విడిపించాడు. ఆయన మానవత్వము మనిషిగా ప్రదర్శించబడింది (మార్కు 1:40, 41; 6:34; మత్తయి 9:36; 14:14).

**ఆయన కోపము**

విను వింతగా, ప్రభువు యొక్క కనికరముతోపాటు, ఆయన కోపము ఒకదాని ప్రక్కన ఒకటి వింతగా కన్పిస్తాయి. చిన్నబుచ్చి, ఎగతాళి చేసి, గాయపరచినవారికి విరోధంగా ఆయన కోపము ప్రదర్శించలేదు. మత సంబంధమైన తమ చట్టాన్ని ఉల్లంఘించి నట్టుగా కన్పించినందున, వికలాంగులకు తాను చేసే మేలును సహించలేకున్న కనికరంలేని హృదయులపట్ల ఆయన కోపం చూపబడింది. ఉదాహరణకు, సబ్బాతు దినాన ఆయన సమాజ మందిరములో ఉండగా, ఊచ చెయ్యిగల ఒకనిని ఆయన చూచాడు. శ్రోతల మధ్య నిలువుమని ప్రభువు అతనికి ఆజ్ఞాపించాడు. సబ్బాతు దినాన అతని స్వస్థపరచుట న్యాయమా అని ఆయన వారినడిగాడు. బదులు చెప్పడానికి వారు నిరాకరించినందున, "ఆయన వారి హృదయ కాఠిన్యమునకు దుఃఖపడి, కోపముతో వారిని కలయచూచి ..." (మార్కు 3:1-6). వారి మత సంబంధమైన నమ్మకాలలో కనికరమునకు చోటియ్యని వారిమీద ఆయన కోపపడ్డాడు. వారిది తప్పు. ఆయనది ఒప్పు. వారు కఠిన హృదయులు; ఆయన కనికరముగలవాడు

**ఆయన కుతూహలం**

యేసు యొక్క నిజమైన మానవత్వానికి స్థిరమైన రుజువులలో ఒకటి ఆయన కుతూహల ప్రదర్శనలో కన్పిస్తుంది. యేసు యొక్క "మానవత్వము" వ్యక్తికి సంబంధించి కాదనే స్థితిని మనం నిరాకరిస్తాం; అంటే, అది అగోచరం, వ్యక్తిత్వానికి సంబంధించినది కాదట. ఈలాటి భావాన్ని ప్రతిపాదించేవారు, యేసు జీవితంలోని దాగియున్న పరిమితులు లేక హద్దులు అనేవాటిచేత కలవరఐపడతారు. నిజంగా నరుడైయుండడం హద్దుల్లో ఉండడం అనేదానితో అందరు ఏకీభవిస్తారు. ఈ లక్షణము లేదనడం ఆయన నిజమైన మానవత్వాన్ని కాదనడమైనా, లేక పరిమితి చేయడమన్నా అయ్యుండాలి.

కుతూహలమనేది జీవితంలోని వివిధ భాగాలకు చెందుతుంది. మధ్యాహ్నపు భోజనానికి ఏముంది? అనేది కుతూహలానికి ఉండే సహజ లక్షణం, "జీవితానికి ఉన్న అర్థమేమి?" అనేది లోతైన ప్రశ్న ప్రభువు యొక్క కుతూహలానికి సంబంధించి, "ప్రాముఖ్యతలేని వివరాలు" అని మనం వేటినిగూర్చి మాట్లాడవచ్చో, వాటిని గూర్చి సువార్త లేఖకులు ఆయన నిజంగా నరుడైయున్నట్టు చెప్పడానికి కృత నిశ్చయతతో ప్రయాసపడ్డారు.

ఒక సందర్భంలోనైతే, ప్రభువైన యేసు అయిదువేల మంది పురుషులకు, స్త్రీలు పిల్లలు కాక, ఆహారంపెట్టాడు. ఆయన వారికి భోజనం పెట్టకమునుపు, "మీ యొద్ద ఎన్ని రొట్టెలున్నవి? పోయి చూచుడని వారితో చెప్పెను" (మార్కు 6:35-38 చూడు). ఆయన ఈ ప్రశ్న ఎందుకు అడిగాడు? ఆయన అపొస్తలులకు నచ్చచెప్ప బూనుకున్నాడా? ఆలాగైయున్నట్టయితే, "జనుల మధ్యకు వెళ్లండి, అయిదు రొట్టెలు రెండు చేపలను మీరు కనుగొంటారు. వాటిని నా యొద్దకు తెండి" అని చెప్పి యుండగలడు. అది ఆ గుంపుకు నచ్చచెప్పడానికా? అపొస్తలులను అడిగిన ప్రశ్న జన సమాజమంతటికి

తెలిసినట్టు ఏ సూచనా లేదు. అయినా ఆయన ఆ ప్రశ్న ఎందుకు అడిగాడు? ఆయన నరుడు కాబట్టి, “మానవత్వంగా” కనుపరచడానికి లేఖకులు ప్రయత్నించే దానిని ఎందుకు “ఆత్మ సంబంధంగా” చేయాలి?

మార్త, లాజరు అనేవారి సహోదరియైన మరియను సంబోధించి, ప్రభువు నోటనుండి అత్యంత ఆశ్చర్యకరమైన ప్రశ్న వెలువడింది. లాజరు చనిపోయి పాతిపెట్టబడ్డాడు. ఆ సమయాల్లో బేతనియనే తమ ఊరికి దూరంగానున్న యేసుకు అతడు చనిపోకముందే అతని రోగమును గూర్చి తెలిపారు. అప్పటికి ప్రభువు ఎక్కడ ఉన్నాడో అక్కడే రెండు రోజులు నిలిచిపోయాడు. అప్పుడు లాజరు చనిపోయినట్టు ఆయన తన శిష్యులకు తెలియజేశాడు. అయినా వారందరు బేతనియకు తిరిగివచ్చారు. ప్రభువు వారి యింటికి రాకముందుగానే, మార్త ఆయనను కలిసికొనడానికి ఎదురుగా వెళ్లి ఆదరింపబడింది. తరువాత ఆమె మరియ వద్దకు వెళ్ళింది, యేసు వచ్చియున్నాడని మరియు ఆయన ఆమెను చూడగోరినట్టు చెప్పింది. ఆమె దుఃఖాన్ని ఆమెతోకూడా ఉన్నవారి దుఃఖాన్ని చూచినప్పుడు ప్రభువు చాలా కదిలింపబడ్డాడు. అప్పుడు ఆయన, “మీరతని ఎక్కడనుంచితిరి!” అని అడిగాడు (యోహాను 11:34). ఆయన సమాధియొద్దకు వచ్చినప్పుడు, “యేసు కన్నీరు విడిచెను” అని మనం తెలుసుకున్నాం (యోహాను 11:35). ఎంతటి కనికరం! ఎంత ప్రేమ! ఎంత జాలి! ఎంత మానవత్వమది! “సువార్త రచనలన్నిటిలో కనుగొనగల (యేసుయొక్క) దుఃఖాన్ని ఆయన మానవ స్వభావం యొక్క మృదుత్వపు వర్ణనను, ‘యేసు కన్నీరు విడిచెను’ ” అని సువార్తికుడు ఈ లేఖన వర్ణనలో చెప్పాడు.[2] దీనికి మనం “ఆమెన్!” చెప్పవచ్చు. ప్రశస్తమైన ఈ లేఖన భాగంలో, ఆయన మానవత్వాన్ని ప్రకాశింపజేసే కీలక సూత్రాల్లో నిష్కపటమైన పసిబిడ్డవంటి ప్రశ్న, మీరు “అతని ఎక్కడ ఉంచితిరి?” అనేది ఎంత మాత్రమును అల్పమైనది కాదు (యోహాను 11:1–36).

తన దేహంలోను, ఉద్వేగాలలోను తాను నరుడైయున్నట్టు యేసు కనుపరచాడు. యేసును గూర్చిన మానవత్వంలో “వ్యక్తికి చెందనిది” ఏదీ లేదు. ఆయన పురుషత్వం తెలివిగా చేసిన అల్లిక కాదు. ఆయన దేవత్వం ఎంత నిజమైనది, సత్యమైనదో యిదియు అంతే.

---

సూచనలు

[1]Edward W. Goodrick and John R. Kohlenberger III, eds., *The NIV Exhaustive Concordance* (Grand Rapids, Mich.: Zondervan, 1990), 1546-47. [2]Wilbert F. Howard, *The Interpreter's Bible*, ed. George Arthur Buttrick (New York: Abingdon Press, 1952), 8:646.

**మన మానవ పరి భాగాలు**

ద్వితీయో. 6:4, 5; లేవీయ. 19:10బి; మార్కు 12:29–31

**భౌతికమైన/పదార్థ సంబంధమైన**

**ఉద్వేగంతో కూడిన ప్రాబల్యం**
"హృదయం" (*kardia*)
మార్కు 12:30

**భౌతికమైన**
"బలము" (*ischus*)
మార్కు 12:30
"మాంసం" (*sarx*)
లూకా 24:39

**ఆత్మ సంబంధమైన/పదార్థ సంబంధం కాని**
"ఆత్మ" (*pneuma*) మత్తయి 26:41
వివేకము (*psuche*) మార్కు 12:30

**మానసికమైన, ఇష్టపూర్వకమైన**
"మనస్సు" (*dianoia*)
మార్కు 12:30
(యిష్ట పూర్వకమైన)
ఎఫెసీ. 2:3

**సామాజికమైన**
"పొరుగువాడు" (*plesion*)
మార్కు 12:31
"సహవాసము" (*koinonia*)
అపో. 2:42